7. భక్తులై యున్నట్టి – బంధు మిత్రాదుల – రక్తి గుణముతో – రంజిల్లఁ గనినన్ = ముక్తి రాజ్యంబుల – మురువుతోడ సర్వ – శక్తుని మహిమ నా – సక్తితోఁ జూతము ॥పదరే॥

– విలియం డానన్

## 483 జీవితయాత్ర

రా–ముఖారి తా–ఆది

పరదేశుల మో ప్రియులారా మన = పుర మిదిగా దెపుడు – నిజముగఁ ॥బరదేశుల॥

1. చిత్రవస్తువులు – చెల్లెడి యెకవి – చిత్రమైన సరిత – లోకము ॥బరదేశుల॥
2. సంత గొల్లు క్షమ – సడలిన చందం = బంతయు సద్దణఁగున్ – నిజముగఁ ॥బరదేశుల॥
3. స్థిర మని నమ్మకు – ధర యెవ్వరికిని = బరలోకమె స్థిరము – నిజముగఁ ॥బరదేశుల॥
4. మేడలు మిద్దెలు – మేలగు సరకులు = పాడై కనఁబడవే – నిజముగఁ ॥బరదేశుల॥
5. ధర ధాన్యంబులు – దరగక మానవు = పనిపాటలు పోయె – నిజముగఁ ॥బరదేశుల॥
6. ఎన్ని నాళ్ళు – మన – మిలలో బ్రతికిన = మన్నై పోవునుగా – దేహము ॥పరదేశుల॥
7. వచ్చితి మిచటికి – వట్టి హస్తములఁ = దెచ్చిన దేదియు లే – దు గదా ॥పరదేశుల॥
8. ఎట్లు వచ్చితిమి – యీ లోకమునకు = అట్లు వెళ్లవలయున్ – మింటికిఁ ॥బరదేశుల॥
9. యేసు నందు వి– శ్వాసం బుంచిన = వాసిగ నినుఁ జేర్చున్ –బరమున ॥బరదేశుల॥
10. యేసే మార్గము – యేసే సత్యము = యేసే జీవముగా – నిజముగ ॥బరదేశుల॥

– గొల్లపల్లి నతానియేలు



## 484 లోక విసర్జనము

రా – బిలహరి (చాయ : ఎందుకు మరచితివి) తా–త్రిపుట

పోపోవే యో లోకమా – చాలిఁకఁజాలు – నీ పొందు మే మొల్లము = పాపేచ్ఛలున్నంత– సేపు నొపఁగ రాని – వేపాట్లు బెట్టితి – వీపట్ల నను వీడి ॥పోపోవే॥

1. సకలేంద్రియ వ్యాప్తులు – నీ సేవ బా – యక చేయు దివసంబులు = ఇఁక దీరి పోయె బ్రా – మికము జూపకు మిపుడు – ప్రకటమ్ముగఁ గ్రీస్తు – పద భక్తి మా కబ్బెఁ ॥బోపోవే॥
2. నీ రాజు బహుమానము – గంటిమి ఘోర – నరకాంబుధి తీరము = దారి దొలఁగి నిన్ను ఁ – జేరి దుఃఖముల వే – సారి తిప్పుడు క్రీస్తు – సదయుఁడై ననుఁబిల్చెఁ ॥బోపోవే॥
3. ఎఱ జూపి బలు మీనము – బట్టెడు వాని – కరణి వస్తుల రూపము = బొరి జూపి లోభము – బుట్టించి ననుఁబట్టి – పరిమార్చితివి యింక – మరి యేమున్నది చాలుఁ ॥బోపోవే॥
4. ఎండమావుల తేటలు – నీ విచ్చెడు – దండైన యిహ సుఖములు = కండ గర్వముచే నీ – యండఁ జేరితిఁగాని – నిండు నెమ్మది దయా – నిధి క్రీస్తు డిపు డిచ్చుఁ ॥బోపోవే॥

– పురుషోత్తము ఛౌదరి

## 485 భక్తుని వృద్ధాప్యము

రా –సావేరి (చాయ : ఉన్నపాటున వచ్చు) తా–అట

సకలేంద్రియములారా – చాల మీ పని దీరె – నిఁక నన్ను విడిచిపోవు టకు వేళయ్యెన్ = [1]చకిత [2]మృగ శాబకము పోలిక – నకట మీచేఁ జిక్కి తిని మీ –రి క దొలంగుఁడు యేసు నా ర – క్షకుఁడు వచ్చెను నన్ను – గావను ॥సకలేంద్రియములారా॥

1. పంచేంద్రియములారా – బల ముడిగె మీ కిపుడు – వంచన సేయ మీ – వశముగా దిఁకను = మించి మీ రెదిరింపలేరు ద– లఁచి చూడుఁడు దేవ కృపలో – నుంచి ననుఁ గదలింప మీకది – కొంచెమగు పని కాదు నుండి ॥సకలేంద్రియములారా॥

---

[1]భయపడి. [2]లేడిపిల్ల.